# చేతిరుమాలు

కుమారి సీతామూర్తి



హోదా పెరిగినా 'ప్రొఫెసర్' అన్న బిరుదులో మార్పేమీ రాలేదు. ప్రధానమంత్రి నుంచి మునిసిపలు కమీషనరు వరకాయనకి పలుకు బడుంది. అయినా ఆ 'పలుకుబడి' నుపయోగించు కొందు కాయ నేమాత్రం ప్రయత్నించరు.

హోదాకు తగ్గ హుందా, పెదవులపై ఆరని చిరునవ్వు భగవంతుని వరాలాయనకి.

ఆ 'నవ్వు' చూస్తే తప్పుచేసేవాళ్ళకి గుండెదడ' నిజం చెప్పాలంటే ఆ 'నవ్వు' దోషులపాలిట 'అస్త్రేషను'. ఆయన ఎవర్నీ కోప్పడగా ఎవరూ చూడలేదు. అయినా ఆయనంటే అందరికీ గౌరవం. దేశ, కాలమాన పరిస్థితులెన్ని మారినా తన నడ వడిలో, తన పరిసరాలలో మార్పు సహించని మహానీయులు.

ఆ ప్రొఫెసరు గారొకరోజు కుడి అరచేతికి మధ్యగా గళ్ళరుమ్మాలుకట్టి, రంగుషర్టు తొడిగి కాలేజీ కొచ్చాడు.

తోటి ప్రొఫెసర్లంతా ముక్కుమీద వేలేసు కున్నారు. స్టూడెంట్సంతా తెల్లమొహాలేసారు.

చనువున్న ఆత్మీయులు "ఏమిటోయ్! ప్రొఫె సరూ! (ఆయన్నందరూ అలాగే పిలుస్తారులెండి) ఆ రుమ్మాలూ, ఆ హోషూ!..." అని కదిపారు.

అన్నింటికీ 'చిరునవ్వే' సమాధానం.

ఒకరోజు సరదాకి కట్టుకున్నా రనుకుంటే — పదిరోజులయినా పద్ధతిలో మార్పేమిలేదు. పైగా - రోజుకో గళ్ళషర్టు, రంగుషర్టునూ! (అన్నీ అయిన గారాల కూతురు పేచీపెట్టి కొనిపించినవి. ఎవ ర్నయినా లెక్క చెయ్యరు - కానీ - ఆ కూతురి లేత మనసు గాయపడ్డ మాయనకి సుతరామూ గిట్టదు.)

కాలేజీలో ప్రతీ వాళ్ళూ ఆయన్ని గూర్చే మాట్లాట్టం ప్రారంభించారు.

పి. ఎ. బయట గొడవల్ని గూర్చి చెప్పడానికి ప్రయత్నించాడు. కానీ - ప్రొఫెసరుగారి కవి వినే టయిము దొరకలా.

ఈ మధ్యలోనే సమ్మరిన్స్టిట్యూట్ (summer institute) అయిపోయిన సందర్భంగా పార్టీనిచ్చారు.

అమెరికన్లూ, రష్యన్లూ ఎంతమంది వున్నా హాయిగా అయిదు వేళ్ళతో కలుపుకొనే అలవాటు ప్రొఫెసరు గారికి

అలాంటిది కూర్చుంటూనే ఓ స్పూనూ, ఫోర్కూ పట్రమని అర్డరేసారు.

మరారోజు కెవరి నోట్లూ మాట పల్కా!

అసలువిషయం. అసలీగొడవకి మూలకారణం. ప్రొఫెసరు బెంగుళూరులో సైన్సు కాన్ఫరెన్సు కెళ్ళొచ్చారు. అందరితోపాటు స్టూడెంట్లీడరు - పాపారావు ఎయిరుపోర్టు కెళ్ళాడురిసీవుచేసుకుందుకు.

అందరినీ నవ్వుతూనే పలకరించారు. పాపారావు కాలరో మారు సర్దుకొని చెయ్యిముందుకు చాచాడు 'షేక్‌హేండ్' కోసం.

నవ్వుతూనే ఎడంచేత్తో నొక్కారు ప్రొఫెసరు. పాపారావు కొట్టుమండింది. కళ్ళు ఎర్రబడ్డాయి. చేతివిలాక్కొని గిరుక్కున వెనక్కుతిరిగాడు.

మరునాడు కాలేజీలో పదిమందిని పోగేసాడు.

"ఎంత ప్రొఫెసరైతేమాత్రం... స్టూడెంట్సని పైగా లీడర్ని... యివన్నీ కాదనుకొన్నా... కాబోయే రాజకీయనాయకుణ్ణి... (యిలాంటివే చాలా చెప్పాడులెండి.) చేతి కా రుమ్మాలూ... స్టయిలూ ఏమిటీ... అవన్నీ మనకెందుకనుకొన్నా "షేక్ హేండ్' యిమ్మంటే ఎడంచెయ్యి చాపుతారా..!" పాదాల్తో భూమినితన్నేస్తూ, చేతుల్ని గాల్లోకి విసి రేస్తూ లెక్చరిచ్చాడు.

ఆ లెక్చరాఖరికొచ్చేసరికి పదల్లా, వందమం దయ్యారు.

మరారోజుకి క్లాసులకెళ్ళలేదెవ్వరూ.

వారం రోజులయినా మాష్టర్ల క్కాపీ. ఊళ్ళో జనానిక్కాపీ స్ట్రయికెందుకో తెలియలేదు, (చాలా మంది స్టూడెంట్సుకే తెలియలేదు.)

పదో నాటికల్లా. వాళ్ళకి సంఘీభావంగా ఊళ్ళో వున్న స్కూళ్లూ, మిగతా కాలేజీలూ అన్నీ మూసే శారు. ఎంతమంది కలిసినా. తగాదా ఎలా వివరిం చాలో, దానికి పరిష్కారం ఏమిటో తోచలేదు.

స్ట్రయికాపు చెయ్యడానికది సామాన్య విషయం కాదు. పోయిపోయి స్టూడెంట్లీడరికే అవమానం జరి గింది,

'పోనీలేరా! పెద్దాయన, ప్రయాణ బడలికలో చూస్కో మండరు. బాధపడకురా... పాపా!' అంటూ సర్దటానికి ప్రయత్నించాడు ప్రొఫెసరు గారి అభిమానుడు.

'మన లీడరు కవమానం జరిగితే పెద్దాయనా, ప్రయాణ బడలిక అంటావేమిటి' అంటూ తగాదా కొచ్చాడు పాపారావు శ్రేయోభిలాషి. అంతే... కొంపలంటుకున్నాయి. పార్టీలుగా చీలి ఒకళ్ళ నొకళ్ళు తిట్టకోవటం మొదలు పెట్టారు. (పాత కక్షలు తీర్చుకోవటంకోసం)

మూడో నాటి కావేశం పెరిగి, చెదురుమదు రుగా కొట్టుకొన్నారు. అప్పటికీ ఆవేశం తగ్గక అందుకు సంబంధంలేని వాళ్ళనుకూడా తన్నడం మొదలెట్టారు.

ఇంత జరుగుతున్నా అసలు కారణం ఎవ్వరికీ తెలియలేదు. (మర్చిపోయారేమోకూడా !)

పోలీసు వాళ్లు కాలేజీ చుట్టూ నిలబడ్డాయ్!

పుత్సాహంగావున్న కుర్రాళ్ళు కాలేజీతో ఆగలేక వూర్లోకి బయలుదేరారు, అందిన టెలిఫోను తీగలు, లైట్లు, పోస్టాఫీసు అన్నీ ధ్వంసం చేసారు. వచ్చే పోయే రైళ్ళనాపి యేవేవో నినాదాలు. (విద్యార్థుల కోర్కెలు ఫలించాలి. యన్. టి. ఆర్. జిందాబాద్, తెలంగాణా కావాలి లాంటివి) రాసేశారు.

'విద్యార్థుల కేవేవో కోర్కెలున్నాయట, అవి సత్వరం తీర్చేయండి" అంటూ పేపర్లలో పడ్డం మొదలెట్టింది.

అప్పటికి మినిష్టర్లలో చలనం కలిగి విషయం తెలుసుకొని, వారిని శాంతింపజేయండంటూ ముఖ్య మంత్రిని పంపారు.

ఆయనో శుభముహూర్తాన బయలుదేరి ముందుగా ఇంజనీరింగ్ కాలేజీకెళ్ళి సంగతేమిటో చెప్తే కోర్కెలు తీరుస్తానని ప్రామిస్ చేసేశారు.

పాపం ! వాళ్ళకేం తెలుసు ?

అదే చెప్పారాయనతో. ఆశ్చర్యపోయినా విషయం తెలుసుకొనేందుకు ఆర్ట్సు కాలేజీకెళ్ళారు.

వాళ్ళు. వాళ్ళకి తీర్చుంచుకోడానికేం కోర్కెలు లేవని. స్ట్రయికుచేస్తే నాలుగురోజులపాటు యింట్లో కూర్చోవచ్చునని మాత్రమే అనుకొన్నామని ... యింతకొంపముంచుతుందని తెలిస్తే అసలందులో పాల్గొనేవాళ్ళమే కాదని విన్నవించుకొన్నారు.

సైన్సుకాలేజీ నడిగితే సంగతి కాద్దోగొప్పో తెలియకపోదని సలహా యిచ్చారు కొందరు బుద్ధి మంతులు.

చేసేదేంలేక కాళ్ళీడ్చుకొంటూ ... సారీ ... కారీడ్చుకుంటూ వెళ్ళారు సైన్సుకాలేజీకి. రాక తెలిసి ... స్టూడెంట్సూ, లెక్చరర్లూ, పాపారావూ అంతా క్యూలో నిలబడ్డారు. ప్రొఫెసరుగారుతప్ప.

సంగతేమిటంటే ... ప్రొఫెసరుగా రప్పాలజీ యిచ్చుకోవాలంటూ తాగినవాళ్ళలా మాట్లాడారు. యేమర్థమవక 'ఆయన్ని పిలవండయ్యా' అంటూ కబురంపారు మంత్రిగారు.

ప్రొఫెసరు మాత్రం లాబ్‌లో యేదో ఈ సీసా లోంచి ఆ సీసాలోకి, దాంట్లోంచి దీంట్లోకిపోస్తూనే వున్నారు. పి. ఎ. అట్నుంచిటు, యిట్నుంచటు పరి గెత్తుతున్నారు.

కబురెలాగోఅందుకొని మెల్లగా దిగివస్తున్నారు.

ఆయన్ను చూస్తూనే జారుకోగలిగినంత మంది జారుకున్నారు. అందుకూ ఓపికలేని వాళ్ళలాగే కూర్చుండి పోయారు.

వస్తూనే మంత్రిగారి వైపన్నా చూడకుండా "ఏమిటోయ్ ! ... ఏమిటి..." అంటూ ఆనందంతో ..హైడ్రోజన క్లోరైడు, రాకెట్లూ, ధూకం పాలూ. అంటూ చెప్తున్నారు. (ఆయనకిన్నాళ్ళూ స్ట్రయికు జరిగినట్లే తెలియనట్టుంది).

పి. ఎ. కంగారుగా ఆయన బాక్రవాహాని కష్టపడి మంత్రిగారిని చూపించాడు.

యిహోసికొచ్చి "ఆ !... ఎందుకిన్నాళ్ళూ ఇటి (ఇడండమే ఆయన అలవాటు) రాలేదూ !..." అంటూ ఆశ్చర్యంగా ప్రశ్నించారు.

మంత్రిగారికి విసుగొచ్చి "అదేమిటో, చెప్పరేం ?" కసిరారు.

అప్పటికి కొంత తేరుకొని అంతాకలసి సాయం పట్టారు.

భయం, భయంగా చూసారు లెక్చరర్సంతా.

ప్రొఫెసరు మాత్రం మెల్లగా ఎడంచేత్తో, కుడి చేతి దుసూలు విప్పారు. కిందబాదేజి లాంటిది. అది...విప్పారు కష్టపడి ఆ చెయ్యినలాగే పైకెత్తి అందరికీ చూపారు.

ఆశ్చర్యంగా చూస్తున్నారు.

అరచేతిలో మధ్యగా రెండంగుళాల మేర నల్లగా మాడిపోయుంది.

ఎవ్వరూ మాట్లాడటంలేదు. మెల్లగా ప్రొఫెసరు గారే అందుకొన్నారు.

"ఇది ఇన్ఫెక్షను. పైగా వైరస్‌కు సంబంధించినది. ఒకమారు వస్తేఅతి వేగంగా వ్యాపిస్తుంది. అరికట్టడానికెన్ని వుపాయాలూ చాలవు. మరినేను రోజూ కలుసుకునే వారందరికీ. షేక్‌హాండ్, యిస్తే... వాళ్ళ కంటుకొని... అక్కణ్ణుంచి... మరొకరికి... యిలా... దేశమంతా వ్యాపిస్తుంది. తెలుసున్నవారే అశ్రద్ధ చేస్తే ... దేశం నాశనమై పోతుంది, జరిగిన కొద్దిపాటి నష్టంతో (మూడు

[మిగతా 52 వ పేజీలో]


# మీరు ఎవరికి ఓటు చేసినదీ, ఇతరులకు గుర్తు దొరకదు.

ఎందుకంటే....

* ఓట్ల లెక్కింపు పంథాలో మార్పు జరిగింది.

** ఓటింగ్ ముగిసిన తర్వాత నియోజకవర్గంలోని అన్ని పోలింగ్ కేంద్రాల బ్యాలట్ పత్రాలను ఒక పెద్ద పీపాలో వేస్తారు.

*** లెక్కపెట్టే ముందు వాటిని బాగా కలిపి వేస్తారు. అందువలన, ఒక పోలింగ్ కేంద్రంలోగానీ, ఒక గ్రామంలోగానీ, ఓట్లు ఏ విధంగా పడిందీ కూడ ఎవరికీ తెలియదు.

అభ్యర్థులూ, వారి తాలూకు లెక్కింపు ఏజంట్లు, రిటర్నింగ్ ఆఫీసరు, లెక్కింపు పర్యవేక్షకుల సమక్షంలో ఈకార్యక్రమం జరుగుతుంది.

యస్. పి. సేన్-వర్మ,
భారత ఎన్నికల ప్రధానాధికారి

davp. 71/557.

సోడాత్రాగి. 'చిల్లరుందా?' అని రూపాయి చూపించాడు వేణు. వాడు తలూపి రూపాయి తీసుకున్నాడు. దొంగబంగారాన్ని చూసిన కస్టమ్స్ ఆఫీసర్‌లా వాడు దాన్ని చూడగానే మొఖం చిట్లించాడు. వాడుచేసిన చేష్టలకి వేణుకి నవ్వాలో ఏడవాలో కూడ తెలియలేదు. అరడజనుసార్లు అరచేతిలో రుద్దుకొని వాసనచూశాడు, బొమ్మా-బొరుసు వేసినట్లుగా ఓపదిసార్లు పైకి గిర్రున ఎగరేసాడు. వేలిమీద, కల్లం కోసం, డజనుసార్లు మోగించాడు. అప్పటికి దాన్ని వదలకుండా దాన్నిటుతిప్పి, అటుతిప్పి. అరగంటసేపు పరీక్షచేస్తున్నాడు. 'వీణ్ణే గనక కల్తీ సరుకుల్ని పట్టుకునే ఆఫీసర్‌గా వేస్తే మనదేశం కొద్దిగానైనా బాగుపడేదిగదా!' - అనుకున్నాడు వేణు మనసులో వాడుచేసే పనులకి కోపం వస్తున్నా.

"ఇలాంటివాడి మీద తాను జాలిపడింది." అని ఆశ్చర్యపోయాడు. ఇంత ఆలస్యం భరించలేనన్నట్లుగా ఏదో అందామని నోరు తెరవబోయాడు. ఇంతలో ఆ సోడా కుర్రవాడే అనేశాడు.

బాబు, ఎక్కడ సంపాయిద్దారేమిటి, పత్తు రూపాయని' వేణు ఉక్రోషం ఆపుకోలేకపోయాడు చిన్న కుర్రవాడుకదా అని దబాయించాడు. 'ఎంట్రా రాస్కెల్, ఏమిటి వాగుతున్నావ్' అన్నాడు కొంచెం కోపంగా. వాడు వెంటనే ప్లేటు ఫిరాయించాడు.

'అదికాదు బాబు ఎవరో టోకరా వేసి మీకు పత్తురూపాయిని అంటగట్టారు.' 'ఆ! పత్తు రూపాయా?'. ఆశ్చర్యంనటించాడు వేణుంచేసేదేంలేక జేబులో ఉన్న అయిదు పైసలు వాడి మొఖాన కొట్టి, ఓడిపోయిన విలన్‌లా ఇనతలకి వచ్చేశాడు. కాని. వాడు ఇండితోసుకుపోతూఅన్న మాటలు వేణుకి చెళ్ళున చెంప మీద కొట్టినట్టైంది. "పత్తు రూపాయి మార్చిద్దా మనుకున్నాడు పాపం బాబు, నేనంత వెర్రి వెంగళప్పనా, ఆయన బుట్టలో పడటానికి'

ఛీ ఛీ! పాడు రూపాయి. ఎక్కడ దాపురించిందో కవిలాగా, దీన్ని మార్చటానికి అనవసరంగా అయిదురూపాయలు ఖర్చయ్యాయి, తొంభై అక్షింతలువడ్డాయి. అసలు దీన్నెవడిచ్చాడో తెలిస్తైనా, తీసుకెళ్ళి వాడి మొఖం మీదనే విసిరి కొడుదును. ఛ ఛ! అంతా నా ఖర్మ కాకపోతే పండగనాడు సర్దాగా గడపాల్సిందిపోయి. అడ్డమైన వాళ్ళచేత తిట్లు తింటున్నానే.

వేణులో కోపం తారా స్థాయి నందుకొంది. దాన్ని చూపించడానికి అక్కడ దగ్గర్లో బిచ్చగాళ్ళు ఎవరూ లేరు. నిజంగా ఆ సమయంలో అక్కడెవరైనా అడుక్కునేవాళ్ళుంటే వాళ్ళడగకుండానే వాళ్ళకా పత్తు రూపాయి దానంచేసి వుండేవాడు వేణు

ఏం చెయ్యడానికి తోచకంలేదతనికి ఆ రూపాయిని ఉంచటమా? పారెయ్యడమా? చూస్తూ అంత విలువైన రూపాయిని పారెయ్యడ మెలా? అది పత్తుది కావచ్చు. ఇవాళ కాకపోతే రేపైనా అది మారవచ్చుగదా! కాని ఇది వున్నంత కాలం తనకి శాంతి వుండదు. ఇప్పటికే ఎంవరితో తిట్లు చీవాట్లు తినిపించింది. ఇంకా ఉంచే ఇంకెంత డబ్బు అనుపం అవుతుందో? ఎంత మంది చేత మాటలు పడవలసివస్తుదో! పోతేపోయింది వెధవ ఒక్క రూపాయిగదా! పోనీ దీంతో తన వంపదంతా ఏం తరిగిపోదు. అనుకొని కోపంతోటి అసహ్యంతోటి ఆ రుపాయి బిళ్ళను విసిరి కొట్టబోయాడు.

కాని ఇంతలో - "ఒక్క రూపాయి మాత్రమే సార్! టిక్కెట్టు ఒక్క రూపాయి మాత్రమే. గొప్ప లక్కీ ఛాన్స్. ఒక్కరూపాయితో లక్షాధికారులకండి. రండి సార్ రండి. ఒక్క టిక్కెట్టు మాత్రమే ఉంది సార్. త్వరపడండి. ఆలసించిన ఆశాభంగం" - అన్న మాటలు విన్పించాయి.

అంతే తక్కున ఆగిపోయాడు వేణు. ఆ లాటరీ వాడి మాటలు చెవుల్లో గింగురు మంటున్నాయి. "ఒక్క రూపాయితో లక్షాధి కారవవచ్చు. తన దగ్గర ఒక్క రూపాయి ఉంది, ఇది వాడికి అంటగట్టితే...అమ్మో! వాడు దీనిసంగతి కని పెట్టేసినా. ఇంకో రూపాయి తెమ్మంటే...తన దగ్గర ఆ పత్తు రూపాయి తప్ప చిల్లకానీ కూడ లేదె ఎలా?... ఈ ఛాన్సు పోతే మళ్ళా రాదు. ఏం చేద్దాం? కొద్దిగా సాహసం చేద్దామా?

ఆలోచిస్తూ అలా రోడ్డు ప్రక్కన ఆగిన వేణు దగ్గరికి ఆ లాటరీవాడె వచ్చాడు.

"ఏం సార్! ఆలోచిస్తున్నారు. ఒక్క రూపాయే కదా సార్! కొనండి సార్! నాదగ్గర కొన్న ప్రతి ఆఖరి టిక్కెట్టుకి ఏదో ఒక బహుమతి వచ్చి తీరుతుంది సార్. ఎప్పుడూ అలా జరుగుతున్నది సార్! ఈసారి మీకు ఫస్టు ప్రయిజు తప్పదు సార్. మూడు రోజులనుంచి తిరుగుతున్నాను సార్. దీన్నెవరూ కొనడం లేదు, లక్ష్మి మిమ్మల్ని వెతుక్కుంటు వచ్చింది సార్, కాదనకండి. తీసుకోండి సార్" టిక్కెట్టు తీసి వేణు కందిస్తూ అన్నాడు లాటరీవాడు.

వేణు కాస్త బెట్టు చేశాడు. 'అబ్బబ్బ! వద్దయ్యా బాబు. నాకే లాటరీ అంటేనే పడదు. కొని, కొని విసుగొచ్చింది, వచ్చేదీలేదు పెట్టేదిలేదు. రూపాయి దండగ... అయినా నాదగ్గర ఒక్కరూపాయ్ ఉంది. అది కాస్త దీనికి తగలేస్తే ఎలా!-పైకలా అన్నా మనసులో మాత్రం 'వీడు కొంపదీసి వెళ్ళిపోతాడా ఏం ఖర్మ? అయ్యయ్యో ఎందుకన్నా నట్లు"-అని కంగారు పడ్డాడు.

కాని ఆ లాటరీవాడు వేణుని వదలకుండా జిడ్డులాపట్టుకున్నాడు. వాడి వాలకం చూసి "వీడు తనకి టోపి వెయ్యటం లేదుకదా! అని అనుమాన పడ్డాడు వేణు ఆ లాటరీ టిక్కెట్టు తీసుకొని అంతా పరీక్షించాడు. అది మంచిది, డ్రా ఇంకా నాలుగు రోజులుంది. ఫస్టు ప్రయిజు అయిదు లక్షలు,

ధైర్యాన్ని కాస్త అరువు తెచ్చుకొని ఆ టిక్కెట్టును మడిచి జేబులో పెట్టుకున్నాడు వేణు జేబులోన్ని వెతికి ఆ పత్తు రూపాయిని తీసి, ఇవ్వలేక ఇస్తున్నట్లు వాడిచేతిలో పెట్టు. వాడు దాన్ని చూసె లోపలే వసుగులాంటి నడకలో ప్రక్క సందులోకి దూరిపోయాడు.

* *

ఆదివారం ఉదయం అరుణ అరగంటనుంచి లేపుతున్నా లేవని వేణు 'పేపర్' అన్న కేకకు ఉలిక్కి పడి లేచి వాకిట్లోకి పరిగెత్తాడు. వేంకటేశ్వరస్వామిని వేయిసార్లు తలుచుకుంటూ వణుకుతున్న చేతులతో పేపరును తీసుకొని వాలుకుర్చీలో కూలబడ్డాడు. గుండెను ధైర్యంగా చిక్కబట్టుకొని ప్రతి పేజీని వేయికళ్ళతో పైనుంచి క్రిందవరకు చూస్తున్నాడు.... లాటరీఫలితాలు. మెరుపులా మెరిశాయి అక్షరాలు. కళ్ళు అటువైపుకే పరిగెత్తుతున్నాయి ఆత్రుతగా. మనసువాటికి పగ్గం వేసి అవుతున్నది భయంగా. ఫస్టుప్రయిజ్ నంబరు... ఆ! కలా! నిజమా! నమ్మలేనట్లు కళ్ళు నులుముకొని మళ్ళీమళ్ళీ చూశాడు. టిక్కెట్టు తీసుకొచ్చి ప్రక్కనపెట్టి మరీచూసాడు. సందేహం లేదు. ఫస్టుప్రయిజు అయిదులక్షలు తనకేవచ్చాయి. అబ్బా! ఆ పత్తురూపాయి తనకెంత అదృష్టం తెచ్చిపెట్టింది

'అరుణా' అన్న గావుకేకకు కంగారుపడి పరుగెత్తుకొచ్చిన భార్యను ఆనందోత్సాహాలతో గుండెలకు గాఢంగా హత్తుకొని గిరగిర తిప్పేశాడు వేణు. భర్తప్రవర్తనకు కాస్త అయోమయంలో పడినా ఆ గాఢపరిష్వంగంలో మునిగిపోయిన అరుణ భర్తని మరింతగట్టిగా కౌగలించుకొని తన్మయత్వంలో పడిపోయింది ఒక్కనిముషం. 'మనకి లాటరీలో అయిదులక్షలు వచ్చాయి అరూ మన మిప్పుడు లక్షాధికారులం' - అన్న భర్తమాటలు అలవోకగా ఆమె చెవులకితాకి, ఆమెకు మరింత గిలిగింతలు పెట్టాయి.

★

---

# చేతి రుమాలు

[49 వ పేజీ తరువాయి]

లక్షలు మాత్రమేనని అంచనా)... మిరొక మంచి విషయం తెలుసుకొంటె ... చాలా ... సంతోషం..." పునర్వ్యాస ధోరణిలో ఆపాడు (అందుకోసం మేం ఎన్ని నష్టాలైనా భరిస్తాం అన్నట్లు) స్టూడెంట్సంతా తలలు వాల్చేశారు,

పాపారావు 'ప్రొఫెసరు గారూ!... అంటూ పాదల మీద పడ్డాడు.

'బాధపడకోయ్ !' అన్నట్లు ఎడంచేత్తో భుజం మీద తట్టి, ఆ చేత్తోనే పైకి లేవదీశాడు చిరునవ్వుతో.

(అన్నింటా మేమున్నామనిపించే విద్యార్థులకు)

★